# సణుగుడు

* పివితో నా స్వల్ప పరిచయం

పివి నరసింహారావు గారితో ఒక నిముషం ముచ్చటించినా ఒక ఏడాది విద్యాభ్యాసం చేసినంత జ్ఞానం దొరుకుతుంది. సాధారణంగా ఆయన ఎవరితోనూ మాట్లాడేవారు కారు. తన దగ్గరకు వచ్చిన వారు చెప్పింది వినడం తప్ప తానుగా పెదవి విప్పేవారు కారు. నా విషయంలో మాత్రం ఎందువల్లనో కొంత మినహాయింపు కన్పడేది. బహుశా స్వర్గీయ పెళ్లకూరు రామచంద్రారెడ్డి గారి సంబంధీకుడన్న సానుకూలతేమో తెలియదు మరి. ఆయన ప్రధానిగా వున్నన్నాళ్లు నేనెప్పుడూ ఆయన్ను కలవలేదు. దిగి

**దోలేంద్ర**

పోయిన తర్వాత చాలాసార్లే కలిశాను. ఎప్పుడు ఇంటర్వ్యూ అడిగినా కాదనేవారు కాదు. ఒక రోజు రాత్రి తొమ్మిది గంటల సమయంలో అపాయింట్‌మెంట్ ఇచ్చారు. డిసెంబరు నెల చలికాలం అది. ముందు గదిలో ఒంటరిగా కూర్చొని వుండినారు. చలికి పెద్ద హీటర్ కాళ్ల దగ్గరే పెట్టుకొని వుండినారు. దాదాపు గంట సేపు దేశ రాజకీయాల గురించి ఎంతో విపులంగా చెప్పారు. ప్రాంతీయ పార్టీలను నివారించక పోతే అతి త్వరలోనే దేశం ముక్క చెక్కలయ్యే ప్రమాదం వుందని; తమిళనాడుతోనే ఆ అశుభం ప్రారంభమయ్యేట్లు కన్పడుతున్నదని అభిప్రాయ పడ్డారాయన. నీబోటి యువకులు ఈ ప్రమాదాన్ని గుర్తెరిగి, ప్రాంతీయ పార్టీల మీద; ప్రాంతీయ పోకడల మీద ఒక ఉద్యమం తీసుకుని రండి; సోనియాగాంధీ దగ్గరకు కూడా జట్లు జట్లుగా వెళ్లి చెప్పండి అని సలహా చెప్పారాయన.

ఆ రోజు ఆయన ముందున్న టీపాయ్ మీద నాలుగైదు పెద్ద పెద్ద పుస్తకాలుండినాయి. ఇవన్నీ ఇప్పుడెందుకు చదువుతున్నారు అని అడిగితే - రేపు పార్లమెంటులో ఒక యువ ఎమ్పీ ప్రసంగం వుంది. ఆ అంశంపై ఏమి మాట్లాడాలో సూచనలిమ్మని అడిగాడు. సలహా ఇచ్చేటప్పుడు సరిగా చూసి చెప్పాలి కదా; అందుకని వీటిని రెఫర్ చేస్తున్నాను అన్నారాయన. దేశ ప్రధానిగా ఐదేళ్లపాటు పాలించిన వ్యక్తి; 80 ఏళ్ల వయస్సులో, అంత రాత్రి పూట, ఆ చలిలో ఒక సాధారణ ఎమ్పీ ప్రసంగం కోసం అన్ని పుస్తకాలు తిప్పి చూడడం నిజంగా నమ్మలేని నిజం. తాను చెప్పేమాట, చేసే సూచన తిరుగులేనిదిగా వుండాలనే భావన ఆయనలో చివరి వరకు అట్లనే కొనసాగింది.

నాకు తెలిసినంత వరకు ఎన్‌జి

కొరవ 7వ పేజీలో

# పెళ్లకూరును పెంచలేదు - జనార్ధనరెడ్డిని పదవిలో వుంచలేదు!

పివి నరసింహారావుగారి ప్రాపకంలో లేదా ప్రేరణతో రాజకీయాలలో రాణించిన నెల్లూరు జిల్లా రాజకీయవాదులు ఇద్దరు - పెళ్లకూరు రామచంద్రారెడ్డి; నేదురుమల్లి జనార్ధనరెడ్డి. ఒక విధంగా చెప్పాలంటే జనార్ధనరెడ్డికి రాజకీయ ప్రాణ ప్రదాత పివి నరసింహారావు గారే. పెళ్లకూరు విషయంలో ఆయన చేసిన రాజకీయ మేలు పెద్దగా ఏమీ లేదు. వారిద్దరివీ స్నేహ సంబంధాలే తప్ప, రాజకీయ అనుబంధాలు కావు. బహుశా ఇద్దరూ ఎమ్మెల్యేలుగా వున్నప్పుడు ఆ సాహచర్యం ఏర్పడి వుంటుంది. ఇఫ్కో ఛైర్మన్ పదవి ఒక్కటే పివి నుంచి పెళ్లకూరు అందుకున్న రాజకీయ బహుమానం. నిజానికి ఆ పదవి చాలా పెద్దది. దానిలో ఒక టర్మ్ చేసిన వారు ఒక జీవితకాలం ఖర్చు పెట్టినా తరగని స్థితిమంతులైనారు. కానీ పెళ్లకూరు మాత్రం ఆ పదవిని పివి దేముడి ప్రసాదంగా భావించి, పరమ పవిత్రంగా చూసుకున్నాడు తప్ప; దాని నుంచి ఎటువంటి ప్రయోజనమూ ఆశించలేదు. ఒకటి రెండు విదేశీ ప్రయాణాలు మాత్రమే అందులో ఆయన అనుభవించిన భోగం. ఇది మినహా పెళ్లకూరుకు పివి ఏ దశలోనూ సహాయం చేయలేదు. అసెంబ్లీ టిక్కెట్ అడిగినా బోక్కం వేసుకోలేదు.

జనార్ధనరెడ్డి గారికి మాత్రం రాజ్యసభ సభ్యత్వం బహూకరించారు. అది నిజంగా బహుమానం క్రిందే లెక్క. ఆనాటికి జిల్లా రాజకీయాలలో జనార్ధనరెడ్డికి పెద్దగా ప్రాభవం లేదు. పట్టభద్రుల నియోజక వర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీచేసి ఓడిపోవడం ఒక్కటే ఆయన రాజకీయ అనుభవం. ఆనం సంజీవరెడ్డి

## నెల్లూరుతో పి.వి. సంబంధం

ఒక ప్రక్క; నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మరొక ప్రక్క జిల్లా రాజకీయాలను నడుపుతున్నారు. గూడూరు అసెంబ్లీ ఎన్నికలలో శారదాంబ అనే మహిళకు టిక్కెట్ ఇవ్వడం నచ్చక నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి నెగ్గడం; జనార్ధనరెడ్డి గారు మాత్రం చిత్తశుద్ధితో కాంగ్రెస్ గెలుపుకు ప్రయత్నించడం పివి అభిమానానికి పాత్రమైంది. రాజకీయాలలో పెత్తందారీ కుటుంబాల ఆధిపత్యం గిట్టేది కాదు పివి గారికి. నెల్లూరులో కుటుంబాల గుత్తాధిపత్యాన్ని ఛేదించగల సామర్థ్యం ఒక్క జనార్ధనరెడ్డిలోనే వుందని గ్రహించి ఆయనకు ఆ అవకాశం ఇచ్చి వుండాలి. ఆ నమ్మకాన్ని జనార్ధనరెడ్డి గారు వమ్ము చేయలేదు; ఇటు ఆనం, అటు నల్లపరెడ్డి కుటుంబాలు రెండింటినీ రాజకీయంగా అణగతొక్కాడు.

అయితే అదే పివి నరసింహారావు గారు అదే జనార్ధనరెడ్డి రాజకీయ ప్రాభవానికి ఆ తర్వాత ఎన్ని బ్రేకులు వేశాడో చెప్పలేము. భవనం వెంకట్రామ్ ఎంపిక సమయంలో ముఖ్యమంత్రిగా జనార్ధనరెడ్డి పేరు చెప్పింది ఇందిరమ్మ. హిందూ జీవి రెడ్డి ఆ విషయం ప్రకటించి వేశాడు కూడా. కానీ అప్పట్లో రష్యా పర్యటనలో వున్న పివి చివరి నిముషంలో జనార్ధనరెడ్డికి అడ్డం కొట్టారు. ఆ తర్వాత మరి రెండు సార్లు కూడా జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రి కాకుండా చూసిన వాడు ఆయనే.

చివరకు రాజీవ్‌గాంధీ ఆయనకు అవకాశం ఇస్తే - మెడికల్ కాలేజీలపై హైకోర్టు చేసిన చిన్న వ్యాఖ్య ఆధారంగా ఆయన్ను పదవి నుంచి తప్పించి వేశాడు పివి. నిజానికి అది రాజీనామా చేయ

కొరవ 7వ పేజీలో


# ఉత్తరక్రియలు



కీ॥శే॥ శ్రీమతి రావుల అంకమ్మ గౌడ్

మరణం : 09-12-2004

అడగకనే అన్నం పెట్టి, అందరితో అన్నపూర్ణగా పిలువబడే నా ధర్మపత్ని

## శ్రీమతి రావుల అంకమ్మ గౌడ్

తేది 9-12-2004 గురువారం మధ్యాహ్నం గం.1-20 ని॥లకు స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు చిర శాంతిని కలుగ జేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

### పెద్దకర్మ

తేది 29-12-2004 బుధవారం నాడు బ్రాహ్మణపల్లి గ్రామములోని
మా స్వగృహము నందు జరుగును. కావున తెల్పడమైనది.

బాధాతప్త హృదయాలతో...
భర్త - రావుల అంకయ్య గౌడ్
ZPTC మెంబర్, పొదలకూరు.

| కుమారుడు | కుమారుడు | కుమారుడు | కుమారుడు | కుమారుడు |
| --- | --- | --- | --- | --- |
| రావులదశరథరామయ్యగౌడ్, MPTC, పొదలకూరు | రావుల నారాయణగౌడ్, | రావుల శ్రీనివాసగౌడ్ | రావుల రవీంద్రగౌడ్ | రావుల సుధాకర్‌గౌడ్ |
| కోడలు: శ్రీదేవి | కోడలు | కోడలు | కోడలు | కోడలు |
| | పద్మావతి | సౌమ్య | రాధిక | అంజలి |
| మనుమలు-మనుమరాళ్లు | మనుమలు-మనుమరాళ్లు | మనుమలు | మనుమలు | మనుమలు |
| అమరనాథ్, అనిత-జగదీష్‌కుమార్(USA), ఇంద్రసేన్, సౌజన్య, రేణుకాదేవి | అరుణ్‌కుమార్ అపర్ణ | అనీష్ RSK అక్షిత్ | అజయ్ అర్జునరావు | వివేక్ అర్యన్ గౌతమ్ యువరాజ్ |

రావులనగర్, పొదలకూరు, నెల్లూరు జిల్లా. ఫోన్ : 08621 - 225059

## సణుగుడు

2వ పేజీ కొరవ

రంగా గారిలో ఈ ధోరణి కన్పడేది. ఆయన వెంట ప్రయాణం చేసినా; ఆయన నుంచి డిక్టేషన్ తీసుకున్నా ఏదో విజ్ఞాన సాగరంలో ఓలలాడుతున్న భావన కల్గేది. రంగా గారు తన ఆలోచనలను ఎంత సేపు ఆర్థిక విషయాల మీద; రైతు సమస్యల మీద; పేదవాడి మీద మాత్రమే పరిమితం చేసి మాట్లాడే వారు. కానీ పివి నరసింహారావు గారికి ఆ పరిధులు లేవు. అంతర్జాతీయ పరిణా మాల నుంచి; రాజకీయ సిద్ధాంతాల నుంచి; కంప్యూటర్ల వరకు ఏ అంశంపైన అయినా ఆయన మాటలు తిరుగులేని విగా; ఆలోచనా స్ఫూరకంగా వుండేవి. ఆయన్ను ఎప్పుడు కలిసినా ఆంధ్రలో వానలు పడుతున్నాయా; ప్రాజెక్టులలో నీళ్లు వున్నాయా అని అడిగేవారు. పంటల పరిస్థితి ఆరా తీసేవారు.

వ్యక్తిగత జీవితంలో ఆయనంత సచ్ఛీలుడు రాజకీయాలలో కన్పించడు. కానీ ఆయనపై పడినన్ని నిందలు మరెవ్వరి మీదా పడలేదు. కోట్లకు కోట్లు కూడబెట్టిన వారు కూడా ఏనాడూ కోర్టు గుమ్మం ఎక్కలేదు; పివి నరసింహారావు గారు మాత్రం తొమ్మిదేళ్ల పాటు ఎన్నో సార్లు కోర్టు బోనులో నిలబడవలసి వచ్చింది. విధి విచిత్రం అంటే అదే. కోర్టుకు వెళ్లేటప్పుడల్లా ఆ కేసుకు సంబంధించిన న్యాయ శాస్త్ర గ్రంథాలన్నీ క్షుణ్ణంగా చదివి వెళ్లేవారు. సీనియర్ న్యాయవాదుల కంటే ఎక్కువగా న్యాయ పరిజ్ఞానం అబ్బింది దానివల్ల.

పెళ్లకూరు రామచంద్రారెడ్డి గారంటే ప్రాణం ఆయనకు. తామిద్దరి సంబంధాలను తరచూ నెమరు వేసుకునే వాడు. పెళ్లకూరు కుమారుడు వసంత కుమార్‌రెడ్డి అన్నా అదే ప్రేమ. ఆ కుటుంబానికి తానేమీ చేయలేక పోయానన్న బాధ కన్పించీ కన్పించకుండా వుండేది ఆయనలో. తన కుమారులు ఇంటికి వస్తే - వారు కన్పడగానే ఎప్పుడు వెళ్తున్నారు అని అడిగేవాడు. వారు తన ఇంట్లో వుండడం ఆయనకు ఇష్టమే వుండేది కాదు. కానీ పెళ్లకూరు కానీ, ఆయన కుమారులు కానీ వస్తే సాదరంగా ఆహ్వానించడమే కాదు, ఎన్ని రోజులైనా తన ఇంట్లో వుంటే అభ్యంతర పెట్టేవాడు కాదు. పెళ్లకూరు తన ఇంట్లో వుంటే - ఆయన పూజాధికాలు పూర్తి చేసుకునే వరకు బ్రేక్‌ఫాస్ట్ కోసం ఎదురు చూసేవారు. అంత అభిమానం ఆయనకు పెళ్లకూరు మీద.

పివి వంటి మేధావులు, పండితులతో సాంగత్యం దేముడిచ్చిన వరం వంటిది; ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప దొరకని వరం అది. ఆ పుణ్యం పిసరంత అయినా నాకు దొరికినందుకు నేనెప్పుడూ సంతోష పడుతుంటాను.

...రుకు పలుమార్లు వచ్చారు. విద్యా మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా పలు హోదాలలో వచ్చారాయన. ఏ పదవీ లేనప్పుడు కూడా పెళ్లకూరు అనసూయమ్మ కళ్యాణ మండపం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు వచ్చారు. ఎన్టీఆర్ హయాంలో ఒకసారి జనార్ధనరెడ్డి గారు నెల్లూరులో జరిపిన పంచాయతీరాజ్ సదస్సుకు హాజరైనారు.

## కోళ్ల కేసులు

5వ పేజీ కొరవ

18తేది సంగం స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి గాంధీజన సంఘం నుంచి రాధమ్మ అనే గిరిజన మహిళ సంగం పోలీస్‌స్టేషన్‌కు రాగా ఓ కానిస్టేబుల్ ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. కోడి కోసం నీ ఇంటికొచ్చి విచారణ చేయాల్నా అంటూ నానా దుర్భాషలాడి పంపించాడు. ఆమె భర్త దగ్గర నుంచి ఖర్చుల కోసం డబ్బులు లాక్కున్నాడు. తనకు జరిగిన అవమానాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తుందనే వార్త తెలియడంతో, సంగం కాంగ్రెస్ నాయకులు మధ్యవర్తిత్వం నెరపి ఆమెపై ఒత్తిడి తెచ్చి ఎలా గోలా రాజీకి ఒప్పించారు.

## నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ కొరవ

ఆయన వయస్సు 75 సంవత్సరాలు. భార్య, ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు వున్నారు.

శ్రీహరి తహసిల్దారు కంటే రెవెన్యూ ఉద్యోగుల నాయకుడిగా ప్రసిద్ధుడు. ఎన్‌జిఓ, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌కు చాలాకాలం సారధ్యం వహించాడు. దాదాపు పాతికేళ్ల పాటు జిల్లాకు వచ్చిన ప్రతి కలెక్టర్ కూడా శ్రీహరి పేరు పలవరించే వారు. రెవెన్యూ పద్ధతులపై సమగ్ర అవగాహనతో పాటు, ఉద్యోగ నిర్వహణలో చిత్తశుద్ధి, నిజాయితీ అందుకు కారణం. ఎన్టీరామారావు గారు ప్రభుత్వ ఉద్యోగులకు 55 ఏళ్ల రిటైర్



మెంటు నిర్ణయం తీసుకున్నప్పుడు జరిగిన ఉద్యమంలో ముందు నిలబడి పనిచేశాడు. సుప్రీం కోర్టు వరకు కేసు నడిపిన వారిలో శ్రీహరి కూడా ఒకరు. ఆ కేసులో ఉద్యోగుల విజయం వెనుక శ్రీహరి ప్రమేయం చాలా వుంది. వెంకటగిరి విశ్వోదయ కళాశాల స్థాపకులలో ఆయనా ఒకరు. రాజాల అభీష్టానికి విరుద్ధంగా; రాజాలు వుండే వూరిలో; వారితో ప్రమేయం లేకుండా అంత పెద్ద విద్యా సంస్థ నెలకొల్పడం అంటే సాహసోపేతమైన విషయం. నలభై ఏళ్ల సర్వీసులో ఎవరి చేత కూడా చిన్న మాట పడకుండా నెట్టుక రావడం శ్రీహరి విశిష్టత. రెవెన్యూ శాఖలో ఇప్పుడటువంటి ఉద్యోగులు కలికానికి కూడా కన్పడడం లేదు.

వారి కుటుంబానికి మా సానుభూతి.


ఆహ్వానము

శ్రీ వైష్ణవి శారీస్

☎ 5526877, 2328494

ది టుమన్స్ వరల్డ్ A/C

శ్రీ సాయి ఎంబ్రాయిడరీ వర్క్సు

యస్.యస్.ఆర్. కాంప్లెక్స్, 16/1061, ఫస్ట్‌ఫ్లోర్, పొగతోట, నెల్లూరు - 524 001.

తే 26-12-2004ది ఉ 11-30 లకు

మా నూతన వ్యాపార ప్రారంభము

జరుగును. కావున తామెల్లరు విచ్చేసి మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడ కోరుచున్నాము.

తే 26-12-2004ది నుండి 15-01-2005 వరకు 10% నుండి 25% డిస్కౌంట్ ఇవ్వబడును.







## పెళ్లకూరు

2వ పేజీ కొరవ

పలసినంత పెద్ద వ్యాఖ్య కాదు. కానీ జనార్ధనరెడ్డి మీద తన కోపాన్ని తీర్చుకోవడానికి దాన్ని వాడుకున్నారు - అంతే. పివికి ఎవరి మీద ఇష్టం కల్గినా, కష్టం కల్గినా వారి రాజకీయ జాతకాలు ఎట్లా మారిపోతాయో అర్థం చేసుకోవడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ.

పివి నరసింహారావు గారు నెల్లూ...

## ఉచిత విద్యుత్

12వ పేజీ తరువాత

చెప్తున్నారు. అయితే కొత్తగా వ్యవసాయ కనెక్షన్ కావలసిన వారి పరిస్థితి ఏమిటి? వారికి ఉచితం కాకపోతే ఏ లెక్కన ఇస్తారు? అసలు ఇస్తారా ఇవ్వరా? కొత్త కనెక్షన్లు ఇవ్వకుంటే కొత్తగా బోర్లు వేసుకున్న, బావులు త్రవ్వుకున్న రైతులు తమ భూములు ఎండ పెట్టుకోవలసిందేనా? పాత కనెక్షన్లు కల్గిన వారికి ఉచితంగా; కొత్తగా వేసుకున్నవారికి ఏదో ఒక ధరకు కరెంటు సరఫరా చేయొచ్చు పనేనా? ఏ లైనైనా బిల్లు కడతారా?

ఇటువంటి సమస్యలు చాలానే వున్నాయి ఈ పథకంలో. ప్రభుత్వం ఎంతో సమన్వయంతో, అవగాహనతో, చర్చలతో, అధ్యయనంతో వీటికి సమాధానాలు వెతకవలసి వుంది. ఈ ప్రభుత్వం రైతాంగంలో అసలు ఉచిత పథకంపైనే లేనిపోని అనుమానాలు కల్గిస్తుందన్న మాట నిజం. ఎక్కడలేని పూర్తికు దారి తీస్తుంది అది. దానివల్ల రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ చాలా నష్టపోతుంది. ఆ భయంతో ఆ ప్రభుత్వం మాటిమాటి రాష్ట్ర ఖజానా దివాలా తీస్తుంది. ఈ సమస్యను పరిష్కరించడం రాజశేఖరరెడ్డి విజ్ఞతకు పెద్ద పరీక్ష. అందులో ఆయన ఎంత వరకు సఫలీకృతుడౌతారో వేచి చూద్దాం.


## Bangalore's most prestigious villa project - "10 Downing", opens!

We are proud to announce the grand opening ceremony of 1st phase of 10 Downing a 150 crores independent villa's project, by the Honourable Chief Minister of Andhrapradesh, Dr. Y. S. Rajashekar Reddy.

**Time:** 9.30 am **Date:** 24-12-2004 **Venue:** 10 Downing,
Opp. Sai Lakshmi Industries, Whitefield-Hoskote Road, Bangalore.



Spread over a sprawling 20.5 acres of land, 10 Downing is located just 5 km away from IT park, close to GE, Dell and SAP. It is sure to be the new address of the classy few. With the best education, entertainment and health facilities, in the vicinity, 10 Downing is the jewel in the crown of Whitefield.



The Honourable
Chief Minister of Andhrapradesh,
Dr. Y. S. Rajashekar Reddy.

*All are welcome*

Founded by a group of eminent NRIs, with group turnover exceeding Rs. 100 crores, Alliance provides projects of truly international standards. It will deliver the kind of value, which will revolutionise Bangalore's real estate scene, and in the process get new benchmark for the industry.

ISO 9001:2000 Certified Company

ALLIANCE HOUSING PVT. LTD.
821, 20th Main, 8th Block, Opp. Indoor Stadium,
Koramangala, Bangalore - 560095, India
Ph : 080-5111 4999 Fax: 080-5111 4888
www.allianceindia.com



Manoj Namburu
Managing Director



Suneel Bommireddy
Executive Director

With best compliments: VS Aqua Feeds & Numbur Laboratories


# ఉత్తరక్రియలు



కీ॥శే॥ బీద రమణయ్యగారు

స్వయం కృషితో అభివృద్ధిలోకి వచ్చి ఎల్లవేళలా మా అభివృద్ధిని కాంక్షించి మమ్ము తన గుండెలలో దాచుకున్న ప్రేమ మయుడు, మా ఇంటి ఇలవేల్పు

మా తండ్రి **శ్రీ బీద రమణయ్యగారు**

16.12.2004తేది భగవత్ సాన్నిధ్యానికి చివికేగారు.

వారి మరణం మాకు తీరని లోటు.

వారి ఆత్మకు చిరశాంతిని కలుగచేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము

## ఉత్తరక్రియలు

**30-12-2004**తేది గురువారం ఉదయం **10-00** గంటలకు నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం, ఇస్కపల్లిలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

**బీద మస్తానరావు మరియు కుటుంబ సభ్యులు**